

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# మీ సేవలో మరిన్ని సేవలు

- తొమ్మిది రకాల సేవలను పొందపరుస్తూ ప్రభుత్వం నిర్ణయం
- సామాన్యుడికి మరింత చేరువ చేసేందుకు చర్యలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు పౌరసేవలు మరింత దగ్గర కానున్నాయి. ఇంటి నుంచే 150 రకాల పౌరసేవలు అందనున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను సిద్ధం చేశారు. తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈయాప్ ద్వారా 150 రకాల పౌరసేవలు ఇంట్లో నుంచే అందనున్నాయి.

మీ సేవ — సులభంగా, వేగంగా

**మీ సేవలో మరో తొమ్మిది రకాల సేవలు ..** రాష్ట్ర ప్రభుత్వం మీసేవ ద్వారా ప్రజలకు ఇప్పటికే అందిస్తున్న సేవలో భాగంగా మరో తొమ్మిది ఏదైనా సేవలను పొందుపరచినట్లు అధికారికంగా ప్రకటించింది. ఇందులో భాగంగా 1.గ్యాప్ సర్టిఫికెట్ 2. పేరు మార్పు సర్టిఫికెట్ 3. లోకల్ సర్టిఫికెట్ 4. మైనార్టీ సర్టిఫికెట్ 5. రీ ఇష్యూఎన్స్ ఆఫ్ సర్టిఫికెట్ 6. క్రిమిలేయర్ అండ్ నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ 7. సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టం 8. కంపాన్సేషన్ ఆఫ్ హ్యూమన్ కిల్ / కాటిల్ కిల్ బై వైల్డ్ అనిమల్స్ 9. సామిల్ /టింబర్ డిపో ఫ్రెష్ అండ్ రెన్యువల్ 16 వరకు ధరణి సేవలు బంద్ డేటా బేస్ లో మార్పుల కారణంగా ధరణి పోర్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం నుంచి 16వ తేదీ ఉదయం వరకు డేటా బెస్ట్ అప్ గ్రేట్ ప్రక్రియ కొనసాగుతుందని ఇందులో భాగంగా సేవల్లో కొంత జాప్యం జరుగుతుందని జిల్లా అధికారులు తెలిపారు. ఈ కారణం చేత 16వ తారీకు వరకు హోటల్లో సేవలో అందుబాటులో ఉండవని ప్రజలు సహకరించాలని ప్రభుత్వం తెలిపింది.

**సద్వినియోగం చేసుకోవాలి..** దాచేపల్లి నరేష్ ఈ డిస్టిక్ మేనేజర్ నాగర్ కర్నూల్ రాష్ట్ర ప్రభుత్వం మీసేవ లో మరో తొమ్మిది రకాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. నేమ్ చేంజ్ మైనార్టీ గ్యాప్ సర్టిఫికెట్స్ తో పాటు ఇతర మొత్తం తొమ్మిది రకాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. మీసేవ పోర్టల్ అప్గ్రేడ్ చేయడంలో భాగంగా ఈనెల 16 వరకు ధరణి సేవలో కూడా అంతరాయం ఏర్పడనుంది ప్రజలు సహకరించాలి.

# గ్రూప్ 2 పరీక్షలు సాఫీగా నిర్వహించాలి

- పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- చీఫ్ సూపరింటెండెంట్‌లతో కలెక్టర్ విజయేంద్ర బోయి సమీక్ష

**మహబూబ్‌నగర్‌బ్యూరో, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ఈనెల15,16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షల సాఫీగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 15,16 తేదీల్లో జరగనున్న గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు త్రాగు నీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల హాల్ టికెట్, ఫోటో గుర్తింపును క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద నిర్వర్తించాల్సిన విధుల సంబంధించి నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులకు వివరించారు. సెల్ ఫోన్‌లు ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పరీక్ష గదులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రీజినల్ కోఆర్డినేటర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 12 ప్రభాతవార్త :** పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై రూపొందించిన వాల్ పోస్టర్‌ను గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. త్వరితగతిన వారి మానసిక సమస్యలను గుర్తించి నిపుణులైన మానసిక వైద్య నిపుణుల దగ్గర కౌన్సిలింగ్ ఇప్పించాలని, వారికి అనుక్షణం ధైర్యం చెబుతూ వారు మానసికంగా ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. ఈ వాల్ పోస్టర్లను అన్ని విద్యాసంస్థల దగ్గర ఏర్పాటు చేసి పిల్లలందరికీ అవగాహన కలిగించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లె శ్రీనివాసులు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్రరావు, డా. రాజేష్ రెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి..**

ప్రభుత్వహాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మెస్, కాస్మొటిక్ చార్జీలు భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వతేదీన వసతిగృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లాకలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్‌హాల్లో ప్రభుత్వహాస్టల్స్, రెసిడెన్సీయల్ స్కూల్స్‌లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మెస్‌చార్జీలు 40శాతం కాస్మెటిక్ చార్జీలు 200 శాతం భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వ తేదీన వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఆరోజున మండలస్థాయి అధికారులు హాస్టల్స్‌లో నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా హాజరుకావాలని ఆదేశించారు. ముఖ్య అతిథులు వసతిగృహాల్లో సదుపాయాలు, పరిస్థితులను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులతో మీటింగ్ పెట్టాలన్నారు. విద్యార్థుల తల్లులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలని చెప్పారు. వారందరికీ కార్యక్రమం రోజున మంచిభోజనం ఏర్పాట్లు కూడా చేయించాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో డీసీఓలు కీలక పాత్ర పోషించాలన్నారు. సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీసీఓలు, ప్రభుత్వ వసతి గృహాల ప్రిన్సిపల్స్, ఎమ్మార్వోలు, ఎంపిడివోలు, ఎంపీఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జితేందర్ రెడ్డికి ముఖ్యమంత్రి అభినందనలు

**మహబూబ్‌గర్‌బ్యూరో, డిసెంబరు12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్‌సంఘం అధ్యక్షుడిగా ఏపీ జితేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఏనుములరేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి ఏపీ జితేందర్‌రెడ్డిని ఒలంపిక్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. తనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన ఓటర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెనూ పకడ్బందీగా అమలు చేయాలి

- ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా మెనూ అమలు
- కార్యక్రమం నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 12 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఈనెల 14వ తేదీన ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా నూతన మెనూ అమలు కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈ నెల 14 న డైట్ చార్జీల పెంపు నూతన మెనూ అమలు ప్రారంభ కార్యక్రమం నిర్వహణ, గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై ఎస్.సి., ఎస్.టి., బి.సి.,మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్‌లు, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సంక్షేమ శాఖల శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు భారీగా పెంచినట్లు, పెంచిన చార్జీల కనుగుణంగా డైట్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని, ఈ నెల 14 న జిల్లాలోని ఎస్.సి.,ఎస్.టి.,బి.సి.మైనార్టీ గురుకుల పాఠశాల లు,సంక్షేమ వసతి గృహాల్లో నూతన మెనూ అమలు ప్రారంభం ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు ఈనెల 14వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు,జిల్లా అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.ప్రతి హాస్టల్, గురుకుల పాఠశాలకు ముఖ్య అతిథులుగా అధికారులను నియమించినట్లు తెలిపారు సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులు, ముఖ్యంగా తల్లి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు 8 సంవత్సరాల తర్వా త40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200 పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.జిల్లాలో జడ్చర్ల, దేవరకద్ర నియోజక వర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శంఖు స్థాపన చేయడం జరిగిందని అన్నారు గురుకుల పాఠశాలలు, హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. గురుకుల పాఠశాల లు,హాస్టల్ లలో పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. వంట గదుల్లో పరిశుభ్రత,ఆహార నాణ్యత లో తగిన జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.అన్ని పాఠశాలలు, హాస్టల్లో ఫుడ్‌సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆహార నాణ్యత విషయం లో ఎటువంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గురుకుల పాఠశాల,హాస్టల్ లో ప్రభుత్వ శాఖల నుండి సూపర్ వైజరీ అధికారులను నియమించినట్లు తెలిపారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్‌లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# గ్రూప్ 2 పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అధికారులకు కలెక్టర్ సంతోష్ అదేషాలు**

**గద్వాల, డిసెంబరు 12 ప్రభాతవార్త :** గ్రూప్ 2 పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 15,16 తేదీలలో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గ్రూప్ 2 పరీక్షలను 15,16 తేదీలలో నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10:00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు స్టేషన్ లలో రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 8,722 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలియజేశారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు గాను 25 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 25 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 5 మంది రూట్ ఆఫీసర్లు, 5 జాయింట్ రూట్ ఆఫీసర్స్, 5 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 26 అబ్జర్వర్స్, 74 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. ప్రతి చీఫ్ సూపరింటెండెంట్ వారీ పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. పరీక్షా సమయానికి ముందుగా ప్రశ్నపత్రాలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిటింగ్ స్క్వాడ్ అధికారులు పరీక్షా కేంద్రంలో మాల్‌ప్రాక్టీసు లేదా అనధికార కార్యకలాపాలను కాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి అధికారికి ఐడీ కార్డు ఉండాలి, ఐడీ కార్డ్ లేని వ్యక్తులను పరీక్షా కేంద్రంలో అనుమతించరాదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్, టాయిలెట్స్, తాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయాల్లో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు. ఆలస్యం అయిన వారికి ఎట్టి పరిస్థితులలో పరీక్ష హాల్లో అనుమతించబడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్‌లు, చేతి గడియారాలు తీసుకోరాకూడదని తెలిపారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వాతనే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని అన్నారు. పరీక్ష ప్రారంభం నుంచి ముగింపు వరకు అన్ని పద్ధతులు పాటించి జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎ.ఆర్ డి.ఎస్పీ టి.నరేందర్ రావు, రీజినల్ కోఆర్డినేటర్ రామ్మోహన్, చీఫ్ సూపరింటెండెంట్లు, నోడల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వార్డ్ అధికారులు పాల్గొన్నారు.




అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

# ఒక దేశం ఒకే ఎన్నికలు..

**కల్వకుర్తి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవ బృందం అధ్యక్షుడు శివ కుమార్ ఢిల్లీలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డి.కే అరుణను మర్యాదపూర్వకంగా కలిసి ఒకటే దేశం ఒకటే ఎన్నికలపై చర్చించి, దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కలిగే లాభాలపై తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక యువకుడిగా సూచనలు అందించినట్లు తెలిపారు. దీనికి ఎంపీ డి.కే అరుణ ఒకటే దేశం.. ఒకటే ఎన్నికలపై అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ దేశం మొత్తంలో వివిధ రాష్ట్రాల నుంచి సేవ రంగంలో కృషి చేస్తున్న యువత అంత కలిసి సంవిధాన్ సపోర్ట్ అనే బృందంగా కలిసి దేశం మొత్తంలో ఉన్న పార్లమెంట్ సభ్యులను పార్టీలకతీతంగా కలిసి ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంవిధాన సపోర్ట్ శివకుమార్‌తో పాటు సభ్యుడు మౌళి కిషోర్ పాల్గొన్నారు.



ఎంపీ డీకే అరుణతో స్వామి సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్

# ఈవిఎంల రూమ్ వద్ద భద్రత పటిష్టంగ ఉండాలి : కలెక్టర్

**గద్వాల, డిసెంబరు 12 ప్రభాతవార్త :** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ను జిల్లాకలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతోకలిసి తనిఖీ చేశారు. ఎన్నికలసంఘం ఆదేశాలమేరకు ప్రతి మూడునెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈతనిఖీ నిర్వహించారు. గద్వాలజిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహశీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

# డిసెంబర్ 14న డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవము

- విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలి
- ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం పెంచింది
- విద్య సంస్థలలో పండుగ వాతావరణం కార్యక్రమాన్ని నిర్వహించాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ఈ నెల డిసెంబర్ 14న జిల్లాలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మోడల్స్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీవీబీలలో డైట్ చార్జీలు పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపీడీలతో కలిసి సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమంకు పండుగ వాతావరణం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈనెల 14 శనివారం జిల్లాలోని (157) విద్య సంస్థలలో పండుగ వాతావరణం కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలలో, పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని, అందుకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని, విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించే దిశగా హాస్టల్స్‌కు సన్నరకం బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి విద్యా సంస్థలు మెనుకు సంబంధించి వివరాల ఫ్లెక్సీల ప్రదర్శన డైనింగ్‌హాల్ నందు ప్రదర్శించాలని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రతి హాస్టల్‌కి ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రణాళిక ప్రకారం విద్యార్థుల యొక్క స్థితిగతులను తెలుసుకుంటూ అందిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు విద్యా సంస్థలను రెగ్యులర్‌గా తనిఖీ చేయాలని, పాఠశాలల్లో వంట గది నిర్వహణ, పిల్లలకు అందించాల్సిన నాణ్యమైన ఆహారం తదితర అంశాలపై వంట మనుషులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్, డిఇఓ రమేష్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నజీమ్ అలీ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రామ్‌లాల్, ఎస్టి ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి ఫిరంగి, డీసీఓలు, అన్ని మండలాల నుండి వచ్చిన ప్రిన్సిపల్స్, వార్డెన్లు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

# విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 12 ప్రభాతవార్త :** ర్యాగింగ్ అనేది తీవ్ర పరిణామాలకు దారితీ స్తుందని, విద్యార్థులు ఎవరు అటువంటి కార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళా శాలలో నిర్వహించిన జిల్లా యాంటీ ర్యాగింగ్ కమిటీ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది విద్యార్థుల జీవితాల్లో తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, కాబట్టి ఎవరు ర్యాగింగ్ జోలికి పోకూడదని అన్నారు. మానసికంగానూ, శారీరకంగానూ జూనియర్లను గాని, తోటి వారిని గాని వేధించడం రాగింగ్ కిందకి వస్తుందని, అటువంటి చర్యలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సూచించారు. వైద్యవృత్తికి మంచి గౌరవం ఉంటుందని ఎవరు ర్యాగింగ్ వంటి వాటి జోలికి పోకుండా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం వైద్య విద్యార్థుల కోసం ఎంతో వెచ్చిస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ర్యాగింగ్ అనేది భవిష్యత్తును నాశనం చేస్తుందని, అందులో ఎవరు తలదూర్చవద్దని –మిగతా4లో..



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## గ్రామీణ క్రీడలతో నైపుణ్య ప్రదర్శన : ఎస్ఐ


క్రీడాకారులకు కరచాలనం చేస్తున్న ఎంపిడిఓ మోహన్‌లాల్, అధికారులు

**ఉప్పునుంతల, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలతో క్రీడాకారులు తమ నైపుణ్యతను ప్రదర్శించుకోవడానికి అవకాశం ఉంటుందని ఉప్పునుంతల ఎస్ఐ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడలను ఎస్ఐ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు,క్రీడాకారులు తమ నైపుణ్యతను ప్రదర్శించుకోవాలని, ఇందుకోసం ఎక్కడ క్రీడలు నిర్వహించిన పాల్గొనాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, అదేవిధంగా శారీరక ధారుద్యానికి సైతం క్రీడలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. క్రీడాకారులు నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఉప తహసీల్దార్ కేశవ్, ఎంఇఓ చంద్రశేఖర్, మండల పంచాయతీ అధికారి నారాయణ, ఆపాఠశాల హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, పిడి లక్ష్మణ్,పండు, సంధ్య, రమేష్,లు ఉపాధ్యాయులు సత్యనారాయణ, పోకల సతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా ,పద్మ, శ్యామల గౌరీ, కల్పన, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కొరకై దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దామరగిద్ద కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల లో నర్సింగ్ బోధించేందుకు బి ఎస్ సి నర్సింగ్ సంబంధిత సబ్జెక్టులో పీజీ, జిల్లా స్థానికత కలిగివున్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుండి మార్చి వరకు అతిథి అధ్యాపకులుగా బోధించాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 13 నుండి 16వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను దామరగిద్ద కస్తూర్బా గాంధీ కళాశాలలో దరఖాస్తులు అందించాలని కోరారు.

## కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**


సమ్మెకు మద్దతు పలికి మాట్లాడుతున్న సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్

**ఇటిక్యాల డిసెంబరు 12 ప్రభాతవార్త :** విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యాశాఖలో పనిచేస్తున్న సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొన్నిరోజులుగా గద్వాల్‌లో నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నా రు. అందులో భాగంగా గురువారం సామాజిక ఉద్యమకారుడు డా.ప్రేమ్‌కుమార్ నిరవదిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టుఉద్యోగులు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శ్రమదోపిడి.వివక్షకి గురవుతున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కాంట్రాక్టు ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించే వేతనాల్లో చాలా వ్యత్యాసం ఉందని ఇలాంటి పరిణామం వల్ల వారి జీవిత ప్రమాణాలపై పడుతుందని, ఇంటికిరాయి, పిల్లల స్కూల్ ఫీజులు కట్టుకోలేని పరిస్థితిలో ఉంటున్నారని కాంటాక్ట్.అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్‌చేసి వారిజీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.సమ్మెకాలంలోను వారికి వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు ఉద్యోగులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను గతప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం. వెట్టిచాకిరి చేయించుకుని వదిలేస్తు న్నాయని ఎన్నికల్లో హామి ఇచ్చిన విదంగా వారిని రెగ్యులర్ చెయ్యాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చిన్నరాజమూర్ దేవస్థానం ఇంచార్జి ఈఓగా కవిత



**దేవరకద్ర,డిసెంబరు 12 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఇంచార్జి ఈఓగా సి.కవిత గురువారం భాధ్యతలు చేపట్టారు.చింతరేవులు ఆంజనేయస్వామి దేవస్థానం ఈఓగా ఉన్న సి.కవితకు దేవాదాయశాఖ అధికారులు చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఇంచార్జి ఈఓగా అదనపు భాధ్యతలు అప్పజెప్పింది.ఈ మేరకు కవిత చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి వచ్చి భాధ్యతలు చేపట్టారు.అనంతరం దేవస్థానంలో కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఈఓ కవిత మాట్లాడుతూ దేవస్థానాన్ని అభివృద్ధి చేయడానికి తనకు,పాలకవర్గానికి ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందించాలని కోరారు.స్వామి వారి బ్రహ్మోత్సవాలు సజావుగా జరుగడానికి అందరం సమిష్ఠిగా కృషిచేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ రాఘవేంద్రాచారి తదతరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి శరణఘోష పుస్తకాల ఆవిష్కరణ



**నారాయణపేట టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త :** అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల బీమయ్య రూపొందించిన అయ్యప్ప స్వామి వారి శరణుఘోష పుస్తకాలకు ప్రత్యేకపూజలు నిర్వహించి గురువారం శబరి పీఠం సన్నీ దానంలో ఆవిష్కరించి స్వాములకు ఉచితంగా పంపిణి చేయడంతో స్వాములు గురుస్వామి భీమాయ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా గురుస్వామి భీమయ్య మాట్లాడుతూ గత 28 సంవత్సరాలనుండి ఉచితంగా శరణఘోష పుస్తకాలను పంపిణి చేయడం తన జన్మకు సార్ధకమని భగవద్గీత అంతటి పవిత్ర కలిగినది అయ్యప్ప శరణఘోష పుస్తకమని 41 రోజులపాటు అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు పూజ విధానంతో పాటు దీక్షకాలం దినచర్య లో ఏ విదంగా ఉండాలో తెలిపేందుకు ఈ శరణఘోష పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు జెంగిటి వెంకటేష్, బొంబాయి బాలాజీ, కన్నయ్య బాబు, రాజు, భీమప్ప, బాలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా సభలను విజయవంతం చేయండి

**మిడ్జిల్, డిసెంబరు 12 ప్రభాతవార్త :** 14వ తేదీన జడ్చర్ల పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో మీటింగ్ హాల్లో టిఎస్‌యుటిఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా ఆరో మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ముఖ్య అతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డి విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య డిఈఓ తదితరులు పాల్గొంటున్నారని మండల టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సి.వెంకటయ్య తెలిపారు. ఈ సభల యొక్క కరపత్రాలను గురువారం విడుదల చేశారు ప్రధానంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయుల సమస్యలు భవిష్యత్తులో సంఘ నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనరని ఈ సభలను విజయవంతం చేయగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి.సుధాకర్ హెచ్ఎం సరస్వతి జె.వెంకటయ్య, దివ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## భూత్పూర్ జెడ్పీ హైస్కూల్‌లో
## అట్టహాసంగా సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

**మూడు ఈవెంట్స్‌లో ఆరు టీంలు ఎంపిక**


సీఎం కప్ పోటీలను ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,లిక్కినవీన్‌గౌడ్

**భూత్పూర్,డిసెంబరు 12,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో సీఎంకప్ ఆటల పోటీలు గురువారం అట్టహాసంగా ఆరంభమయ్యాయి.భూత్పూర్ పట్టణంలోని భూత్పూర్ జెడ్పీ హైస్కూల్,కస్తూరీభా బాలికల విద్యాలయంతో పాటు మరో ఎనిమిది ఉన్నత పాఠశాలలు కరివెన,వెల్కిచర్ల,తాటిపర్తి,కొత్తూర్, కొత్తమొల్గర, తాటికొండ, పోతులమడుగు,అన్నాసాగర్ ఉన్నత పాఠశాలలకు చెందిన దాదాపు 350మంది బాలబాలికలు ఆటల పోటీల్లో పాల్గొన్నారు.ఈపోటీలను మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కేసిరెడ్డి శ్రీని వాస్‌రెడ్డి,లిక్కి నవీన్‌గౌడ్‌లు ప్రారంభించారు.మొత్తం మూడు ఈవెంట్స్ కబడ్డీ,కోకో,వాలీబాల్‌లలో బాలికల విభాగం నుంచి 36మంది, బాలురు విభాగం నుంచి 36మంది ఎంపిక చేసినట్లు సీఎంకప్ పోటీల ఇంచార్జీ ఎంపీడీఓ శ్రీదేవి తెలిపారు. ఎంఈఓ ఉషారాణి,జెడ్పీఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనందమ్మ పాల్గొన్నట్లు తెలిపారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**


సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం ఉదయం నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సహాయంతో నారాయణపేట టౌన్‌లో రూ. 5 లక్షల 20 అధునాతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నారాయణపేట పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే. రాజ్‌కుమార్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భీష్మ రాజ్ ఫౌండేషన్ సంస్థ జిల్లా ప్రజల రక్షణార్థం పోలీస్ శాఖకు 20 సీసీ కెమెరాలు డొనేట్ చేసినందుకు సంస్థ చైర్మన్, సభ్యులను అభినందించారు. ఇలాంటి సేవలు నారాయణపేట జిల్లాకు చాలా అవసరమని జిల్లా అభివృద్ధి చెందడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు ఇంకా చేయాలని కోరారు. జిల్లాలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. సిసి కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఏర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్ష జరిపి రోడ్డు ప్రమాదాల నివాణకు తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు అన్నారు. ఈ యొక్క సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో సహాయ సహకారాలు అందించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్‌ను, సభ్యులను జిల్లా ఎస్పీ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు తిప్పన, బాలాజీ, సుదర్శన్ రెడ్డి, మాధవ్, శివరాజ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టెండర్ రద్దుకై తహసీల్దార్‌కు వినతి

**చిన్నచింతకుంట, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మండలంలో కురుమూర్తి, మద్దూరు, చిన్న వడ్డేమాన్, నెల్లికొండి, గూడూరు గ్రామాల సమీపంలోని ఊక చెట్టు వాగులో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర మైనింగ్ అభివృద్ధి సంస్థ జీవో జారీ చేసిందని సమాచారం. గురువారం కురుమూర్తి గ్రామానికి చెందిన రైతులు మా గ్రామ శివారులో ఇసుకను తరలించేందుకు టెండరు వేయడంపై గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు .ఊక చెట్టు వాగులో ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటి సాగు, త్రాగునీటి కష్టాలు వస్తాయని సుమారు వాగు నీటిపై ఆధారపడి సుమారు 800 ఎకరాల సాగు చేసుకుంటున్నామని ఇసుకను తరలిస్తే జలాలు అడుగంటి సాగునీరు రాక పంటలు పండించుకోలేక వలసలు వెళ్లే దుస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు .మరో ప్రక్క గ్రామానికి వాగు నుంచి త్రాగునీరు సరఫరా అవుతుంది ఇసుక తరలిస్తే జలాలు అడుగంటి తాగునీటి కష్టాలు కూడా వస్తాయని గ్రామస్తులు తెలిపారు ప్రభుత్వం ఇసుక టెండర్ ను రద్దు చేయాలని లేని పక్షంలో ఇసుక తరలింపును అడ్డుకుంటామని గ్రామస్తులు తెలిపారు. గురువారం ఉదయము ఇసుక తరలింపు గాను హిటాచి వాహనం వాగు సమీపంలోకి రాగా ఇసుక తరలింపుకు హిటాచి వచ్చిందని కురుమూర్తి గ్రామస్తులు టిఎస్ ఎండిసి అధికారులను అడ్డుకున్నారు.మా వాగు నుంచి ఇసుకను తరలింపును అడ్డుకుంటామని హెచ్చరించారు. కురుమూర్తి గ్రామస్తులు ఇసుక టెండరును రద్దు చేయాలని తహసిల్దార్ ఎల్లన్నకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇసుక టెండర్ రద్దు పై కురుమూర్తి గ్రామస్తులు ఇచ్చిన వినతి పత్రాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తహసిల్దార్ వివరణ ఇచ్చారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం మహా ధర్నా

**నిధులు ఉన్న అసంపూర్తిగా రోడ్ వైన్డింగ్ పనులు**


రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**పెబ్బేరు డిసెంబరు 12 ప్రభాతవార్త :** పెబ్బేర్ మున్సిపల్ పట్టణ పరిధిలో గురువారం రోజు బిఆర్ఎస్ ఉమ్మడి పెబ్బేరు మండల పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం మహాధర్నా చేపట్టారు.ధర్నాలో భాగంగా సుభాష్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగించిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను తరలించే క్రమంలో పోలీసులకు తోపులాట జరిగింది. అనంతరం వారిని పెబ్బేరు ఎస్సై సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. తరలించిన వారిపై కేసు నమోదుచేశామని వారు తెలియజేశారు. చట్టానికి వ్యతిరేకంగా అడ్డువచ్చే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ట్రాఫిక్‌కు జనాలకు ఇబ్బంది కలిగించే ఏ విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తే లేదని ఎస్సై తెలియజేశారు. ధర్నాలో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ పెబ్బేరు వనపర్తిరోడ్డులో ఇల్లుకోల్పోయిన కొందరు డబల్‌బెడ్‌రూమ్‌లో నివసించుటకు సుముఖంగా ఉన్నారు వారికి వెంటనే పట్టాలు అందించాలని, పెబ్బేర్ పట్టణంలో గల వనపర్తి రోడ్డు రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైన తరుణంలో గత ప్రభుత్వ హయంలో రోడ్డు విస్తరణ చేసి డ్రైనేజీ పనుల కొరకు రెండు కోట్ల 80 లక్షల వ్యాయామంతో టెండర్ జరిగి అగ్రిమెంట్ అయిన తర్వాత కూడా కాంట్రాక్టర్ ఇప్పటివరకు ఎలాంటి రోడ్డు పనులు మొదలు పెట్టడం లేదు అందుకు గల కారణం తెలుసుకొని సంబంధిత కాంట్రాక్టర్ ను అధికారులు ఆదేశించి అట్టి పనులను త్వరగా మొదలు పెట్టాలని అలాగే రోడ్డు విస్తరణలో భాగంగా దాదాపు 140 మంది పట్టణవాసులు పట్టణ అభివృద్ధి కొరకు సహకరించిన్న మరి కొంతమంది ఇళ్లను తొలగించుటకు సుముఖంగా లేరు అందువల్ల ఆ పనులను మున్సిపల్ కమిషనర్, తీపివోను ఆదేశించి పనులు త్వరగా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ పాలకవర్గం బిఆర్ఎస్ ఉమ్మడి మండల నాయకులు కార్యకర్తలు పట్టణవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పిజెపి కాలనీలోనే కోర్టులు నిర్మించాలని డిమాండ్


బార్ అసోసియేషన్ కు మద్ధతు ఇస్తున్న సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మోహన్ రావు

**గద్వాల, డిసెంబరు 12 ప్రభాతవార్త :** న్యాయవాదులు చేస్తున్న సమ్మెకు గద్వాల సీనియర్ సిటిజెన్ ఫోరం తమ సంపూర్ణ మద్దతును తెలిపింది. గురువారం భార్ అసోసియేషన్ నేతలను కలిసి ఈ మేరకు మద్దతు లేఖను అందజేయడం జరిగింది.గద్వాల న్యాయవాదులు ప్రజలు, కక్షిదారుల పక్షాన జిల్లా కలెక్టర్ ఆఫీసు వెనకాల మిగిలి ఉన్న 20 ఎకరాల భూమిలోనే జిల్లా న్యాయస్థాన సముదాయాన్ని నిర్మించాలని చేస్తున్న డిమాండ్ ఎంతో సమంజసమైనదని భావిస్తున్నాం అన్నారు.ఆ ప్రదేశాన్ని కాదని అనంతపురం గుట్టల ప్రాంతాన్ని కేటాయించి నందుకు నిరసనగా న్యాయవాదులు కోర్టు విధులను 9వ తేది నుండి బహిష్కరించి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న, ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.ప్రభుత్వము గద్వాల రాజకీయ నేతలమధ్య సమన్వయం లోపించటంతో మొన్నటి దాకా సామాన్యులకు ఇప్పుడు ఏకంగా న్యాయవాదులకే నష్టం జరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం న్యాయావ్యవస్థతో సంబంధం ఉన్న వారందరికి నష్టం కలిగించే విధంగా ఉన్నదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉన్న పరిసర ప్రాంతంలో కోర్టు భవనాలు నిర్మించాలనె న్యాయమైన డిమాండ్ కు సీనియర్ సిటిజన్ ఫోరము సభ్యులు మద్దతు తెలుపుతున్నామన్నారు. గద్వాల పరిసర ప్రాంతంలో అంటే వజ్రాల గుట్ట, పాత హౌసింగ్ బోర్డ్, పూడూరు రోడ్డు సమీపంలో ప్రభుత్వ భూములు ఉన్నాయని వీటిని కూడా పరిగణలోకి తీసుకోవచ్చని సూచిస్తున్నామన్నారు. గద్వాలలో నెలకున్న ఈ సమస్యను సీనియర్ ఫోరము సభ్యులమైన మేము ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి పిజెపి కాలనీలోనే కోర్టు నిర్మాణం చేపడితే అది గద్వాల ప్రజలందరికీ ఉపయోగపడడంతో పాటు భవిష్యత్ తరాలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.మా అనుభవం రీత్యా ప్రభుత్వానికి గద్వాల రాజకీయ నేతలకు తెలియజేస్తున్నాం అని ఫోరమ్ కన్వినర్ మోహన్ రావు, బిసి సంగం రాష్ట్ర నాయకులు అచ్చన్న గౌడ్ లు అన్నారు.

## ఘనంగా సిద్ధివినాయక మహామంగళ నీరాజనం పూజ

**- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు**

**దేవరకద్ర,డిసెంబరు 12 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రం సమీపంలోని సిద్దివినాయకనగర్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వేర్‌హౌసింగ్ మరియు పి.ఎఫ్.టి ప్రవేట్ లిమిటెడ్ వద్ద కొలువుదీరిన శ్రీ సిద్ది వినాయక దేవాలయంలో గురువారం స్వామివారి సన్నిధిలో మహామంగళ నీరాజనం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్వామి వారి ప ంచమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 9న అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.అప్పటినుండి దేవస్థానంలో పలు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మాదాడి తరుణ-కృష్ణారెడ్డి,అడుసుమిల్లి ప్రశాంతి-రాముల అధ్వర్యంలో ఈ పూజలు జరుగుతున్నాయి.ఈ సందర్బంగా స్వామి వారి సన్నిధిలో మహామంగళ నీరాజనంతో పాటు అన్నాభిషేకం,రజత పుష్పార్చన,మహాలింగార్చన,మహా మంత్రపుష్పం,యాగశాలలో నిత్యహోమం,పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వమించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహకులు మాదాడి తరుణ-కృష్ణారెడ్డి,అడుసుమిల్లి ప్రశాంతి-రాములతో పాటు భక్తుల అధికసంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.స్వామి వారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

**నేడు శతఘటాభిషేకం..** శ్రీ సిద్ది వినాయక దేవాలయ ప ంచమ వార్షికబ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శతఘటాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.అలాగే యాగశాలబలి,పూర్ణాహుతి,మహాకుంభప్రోక్షణ,శ్రీ వినాయకతీర్థోత్సవం,శ్రీ పార్వతిపరమేశ్వర శాంతి కళ్యాణమహోత్సవం,మహదాశ్వీచనం,స్వామి వారి పల్లకిసేవ తదతర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆత్మకూర్


విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ప్రముఖులు

**ఆత్మకూరు డిసెంబరు 12 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయానికి విగ్రహాల తరలింపు కార్యక్రమం గురువారం రోజు అయ్యప్ప నామస్మరణంతో ఊరేగింపు నిర్వహించి అయ్యప్ప స్వామి దేవాలయానికి తరలించారు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ అన్ని కి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహంతో పాటుగా నూతన దేవాలయంలో ప్రతిష్టింప చేయనున్న పలు దేవతామూర్తుల విగ్రహాలకు పూజలు నిర్వహించిన అనంతరం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి అయ్యప్ప కాలనీరు నిర్మిస్తున్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయానికి భాజ భజంత్రీలతో భారీ ఊరేగింపు నిర్వహిస్తూ అయ్యప్ప స్వామి దేవాలయానికి విగ్రహాలను తరలించారు. పట్టణంలో నూతనంగా నిర్మించినటువంటి అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నుంచి శనివారం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన అనంతరం శనివారం రోజు అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కొనసాగుతుందని నిర్వాహకులు మొగిలి గంగాధర్ గౌడ్ గాడి లక్ష్మినారాయణలో విలేకరులకు తెలిపారు. గురువారం రోజు గణపతి పుణ్యాహవాచనం గోపూజ యాగశాల ప్రవేశం పంచగవ్య మేళనం తదితర కార్యక్రమాలతో పాటుగా స్థాపన మహానీరాజనం తీర్థ ప్రసాద వితరణ కొనసాగుతుందని వారు తెలిపారు. అయ్యప్ప స్వామి విగ్రహాలను వెంకటేశ్వర దేవాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు తరలించే కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ,పట్టణ ప్రముఖులు పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా చిన్నారి బాలబాలికలు నృత్య నాటకాలు విశేషంగా ఆకర్షించాయి.

## నేడు మక్తల్ మండలంలో
## ఫుడ్ కమిషన్ చైర్మన్ పర్యటన

**మక్తల్ టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి కమిషన్ సభ్యుల బృందం నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలో నేడు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పర్యటించనున్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు తీరును క్షేత్ర స్థాయిలో కమిషన్ బృందం పర్యవేక్షించనుంది. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని, అంగన్వాడి కేంద్రాలను, రేషన్ షాపులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమిషన్ సభ్యులు పరిశీలించనున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాయకుడు పోతురాజు సోమనాద్రి


శుభాకాంక్షలు తెలుపుతున్న పోతురాజు సోమనాద్రి

**ఇటిక్యాల, డిసెంబరు 12 ప్రభాతవార్త :** ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన జయమ్మ లక్ష్మన్నల కుమార్తె సహస్ర వివాహం గోనుపాడుగ్రామంలో వరుడు రామకృష్ణతో వివాహ వేడుక నిర్వహించగా కొండేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట బీచుపల్లి, వెంకటస్వామి గౌడ్, వెంకటేశ్వర్లు, విశ్వనాథ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన గువ్వల నందీశ్వరి

**తెలకపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్ద పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని గువ్వల నందీశ్వరి గురువారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో కల్వకుర్తిలో నిర్వహించిన జిల్లా స్థాయి గణితశాస్త్ర ప్రతిభ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన గువ్వల నందీశ్వరుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మండల ప్రజలు అభినందించారు.ఈకార్యక్రమంలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడు మురళీ మోహనాచార్యులు ఉపాధ్యాయులు కరుణ శ్రీ, శ్రీనివాసులు,చాంద్‌పాష,మల్లేష్‌గౌడ్, భాస్కర్ ,రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ తదితరులు ఉన్నారు.

## పిల్లలపై వేధింపులను అరికడదాం

**ఏరియా కో ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్**




**తెల్కపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** పిల్లల పై వేధింపులను అరికడదామనీ కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నా రు. గురువారం మండల పరిధి లోని ఆలేరు, పెద్దూర్ గ్రామాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు కాపాడుదాం. పిల్లల అక్రమ రవాణా,బాల్య వివాహాలు నిర్మూలిద్దామనే అంశం పై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలపై వేధింపులు జరుగుతే 7 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని అన్నారు. బాల్య వివాహాలు లేని గ్రామంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ కోరారు. ఎక్కడైనా పిల్లల అక్రమ రవాణాకు గురి అయిన వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కూ తెలియ జేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కోనేరు సంస్థ కమునిటీ మొబిలైజర్ రజిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ కేటాయింపు


108 అంబులెన్స్‌కు పూజలు చేస్తున్న వైద్య సిబ్బంది

**ఇటిక్యాల, డిసెంబరు 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య విషయాల ను దృష్టిలో పెట్టుకొని తీవ్రంగా అనారో గ్య సమస్యలతో ఉన్న వారిని త్వరగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్లేందుకు 108 అంబులెన్స్ ను కేటాయించినట్లు డా. రాధిక తెలిపారు. ఉమ్మడి ఇటిక్యాల మరియు ఎర్రవల్లి మండలాల గ్రామాల ప్రజలకు అత్యవసర సమయంలో ఎవరికైనా ఆరోగ్య సమ స్యలు వచ్చినప్పుడు 108 అంబులెన్స్‌కు ఫోన్ సేవలు పొంద వచ్చని అలాగే 24 గంటల పాటు వాహనం అందుబాటులో ఉంటుందని ఉమ్మడి మండల గ్రామాల ప్రజలు తెలుసుకొని అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని ఇటిక్యాల ఆస్పత్రి డా. రాధిక తెలిపారు.

## యువత క్రీడల్లో ఉత్సహంగా పాల్గొనాలి

◆ మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్



**మహబూబ్‌నగర్, డిసెంబరు 12 ప్రభాత వార్త:** మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్లో సీఎం కప్ 2024 క్రీడల్లో భాగంగా మండల స్థాయి క్రీడలు ఈ నెల 10 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురువారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో ఈ ప్రాంగణంలోనే ఆడుకున్నానని ఈ ప్రాంగణానికి రుణపడి ఉన్నానని తెలిపారు. పెద్దలు, ప్రభుత్వ సహకారంతో క్రీడలకు తన వంతు సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్‌పి. వెంకటేష్, మున్సిపల్ కమీషనర్, డివైఎస్ఓ శ్రీనివాసులు, ఎంఈఓ లక్ష్మణ్, కౌన్సిలర్స్ లక్ష్మణ్, ప్రశాంత్, మోతిలాల్, విలియమ్స్, క్రీడా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

◆ జడ్చర్లలో సర్వేను పరిశీలించిన కమిషనర్ లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ప్రజా పాలన దరఖాస్తులు ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్10 లో ప్రభుత్వ అధికారి మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి పాల్గొని గత ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల ఆప్ లో నమోదు చేశారు. దరఖాస్తుదారుల లైవ్ లొకేషన్ కూడా యాప్ లో పొంద పరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనురాధ, శీను నాయక్, ఖాజాబీ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి



బాలుడి మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

**బిజినేపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని లింగమయ్య కాలనీలో ట్రాక్టర్ కిందపడి బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మృతి చెందినబాలుడు నితిన్ తేజ్ (7)తండ్రి బత్తుల రాములు ఫిర్యాదు మేరకు తన కుమారుడు నితిన్ తేజ్ ఉదయం కిరాణా దుకాణంలో బిస్కెట్ కొనేందుకు వెళ్లినట్లు తెలిపాడు. తమ ఇంటి ముందు అదే కాలనీకి చెందిన కంపిండ్ల మహేష్ ట్రాక్టర్ తీసుకెళ్తుండగా ఒక్కసారిగా నితిన్ తేజ్ ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించాడు. మృతి చెందిన బాలుడు గురురాఘవేంద్ర పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడని తెలిపాడు. ఒక్కగానొక్క కొడుకు మృతితో తండ్రి రాములు తల్లి అనుషాల రోదన పలువురిని కంటతడి పెట్టించింది. ఈ సంఘటనపై ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

◆ బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి

**మిడ్జిల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని అన్నారు. గురువారము జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ముఖ్యమంత్రి కప్పు 2004 మండల స్థాయి ఆట పోటీలను గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో తమ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో పాల్గొనాలని అదేవిధంగా గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని తెలిపారు. క్రీడలతో పాటు చదువులకు కూడా రాణించాలని తల్లిదండ్రులను సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అవకాశం ఉన్నప్పుడే తమ ప్రతిభను కనబరుచుకొని విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలో పాలుపంచుకోవాలని గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయబడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ, ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు, ఎంఈఓ సుధాకర్ ప్రత్యేక అధికారి మాజీ ఎంపిటిసి గౌస్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల బాలయ్య రాము మల్లికార్జున్ రెడ్డి సెక్రటరీ సాయన్న హెచ్ఎంలు ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**గోపాల్‌పేట డిసెంబరు 12 ప్రభాతవార్త:** గోపాల్ పేట మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలోని ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. గురువారం గోపాలపేట మండల కేంద్రంలో నిర్వహించిన సర్వేను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ల గడ్డలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తూ, ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న మాధవి ఇంటి దగ్గర లబ్ధిదారుల సమాచారాన్ని ఫోటోను దింపి యాప్లో అప్లోడ్ చేశారు. అనంతరం దరఖాస్తుదారురాలు అలివేల ఇంటిదగ్గర ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శి అప్లోడ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్‌లో నమోదు చేస్తున్నారా,సొంత స్థలం కలిగి ఉన్నారా! ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు,పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారా లేదాఅని,పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలోనివాసం ఉంటున్నవారు ఎవరైనా వాటిస్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే,అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని,అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగాలబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నారా అనే విషయాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్,టౌన్ అధ్యక్షుడు శివన్న, మంగదొడ్డి నాగశేషియాదవ్,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతపల్లి వెంకటయ్య, ధన్వాడ నాగరాజు,కొంకలి కృష్ణయ్య,ఉప్పరి యాదగిరి,కొంకలి వెంకటేష్, బైండ్ల భాస్కర్, శ్రీశైలం, సామెల్ కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి మహిళ మృతి

**ఖిల్లాఘణపురం డిసెంబరు 12 ప్రభాతవార్త :** కల్లు తాగొద్దని తల్లిని కుమారుడు మందలించడంతో మనస్థాపన చెంది చెరువులో దూకి మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ గౌడ్ కథనం ప్రకారం మండల పరిధిలోని మానాజీపేట గ్రామానికి చెందిన తలారి కాశమ్మ వయస్సు 68 సంవత్సరములు తరచుగా కల్లు తాగేదని దీనితో సంసార విషయంలో అప్పుడప్పుడు గొడవలు జరిగేవని, దీంతో కాశమ్మ ఎక్కడైనా పడి చనిపోతానని బెదిరించేదని యధావిధిగా గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కల్లు తాగొద్దని తన కుమారుడు తలారి శీను మందలించడంతో మనస్థాపం చెంది కాశమ్మ క్షణికావేశంలో గ్రామంలోని చెరువులో దూకి నీటిలో మునిగి చనిపోయిందన్నారు. కుమారుడు శీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ ఆగదు



**వెల్దండ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అంతిమ దశకు చేరుకుందని ఎన్ని శక్తులు అడ్డు తగిలిన వర్గీకరణ ఆగదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి జంగయ్య, నాయకులు పోలే రాజులు అన్నారు. వెల్దండమండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులుఅర్పించారు. పోలే రాజు అధ్యక్ష తన ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నల్లకండువానే ధరించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఏబిసిడి వర్గీకరణ సాధించారని సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసంమూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలపై ఉద్యమాలు పోరాటాలు చేశారని, సుప్రీం కోర్టు ఆగస్టు ఒకటో తేదీ నాడుఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని సూచించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4 నెలలు గడుస్తున్నా ఎస్సీ వర్గీకరణ అంశం గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో జాప్యం చేయడం సిగ్గుచేటుగా భావిస్తున్నామని, మాదిగలపైన ప్రేమ ఉంటే వెంటనే చిత్తశుద్ధితోటి ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ లో ఉన్న 59 కులాలకు రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ చేసి అన్ని రంగాలలో కూడా జనాభా దామాశ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరస్వామి, యాదగిరి, కిరణ్, కాటిక రామస్వామి, ఎర్రయ్య, కొప్పు వెంకటేష్, తక్కళ్లపల్లి శేఖర్, జగన్, పుల్లయ్య, పోలే అశోక్, సురేష్, అంజయ్య, కృష్ణయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ వసతి గృహాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**సంక్షేమ గృహాలు, పాఠశాలలో కాస్మోటిక్ ఛార్జీల పెంపు కార్యక్రమం పండుగలా చేయాలి : గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**గద్వాల డిసెంబరు12 ప్రభాతవార్త :** సంక్షేమ గృహాలు, పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమంకు పండుగ వాతా వరణంలో ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈనెల 14 శనివారం రోజు జిల్లాలోని అన్నివిద్య సంస్థలలో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని, అందుకు అనుగుణంగావిద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని, విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టిపెట్టి





సమావేశంలో మాట్లాడతున్న కలెక్టర్ సంతోష్

పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రతి హాస్టల్ కి ఒక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రణాళిక ప్రకారం విద్యార్థుల యొక్క స్థితిగతులను తెలుసుకుంటూ అందిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేస్తూ ఉన్నామని తెలిపారు. జిల్లాలో పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ ,నర్సింగరావు, జిల్లా పరిషత్ సీఈఓ కాంతమ్మ, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు, ఎస్సి వెల్ఫేర్ సరోజా, ప్రిన్సిపల్స్,అన్ని సంక్షేమ శాఖల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం

**విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని ఉల్లాసాన్ని నింపడానికి క్రీడలు ఉపకరిస్తాయి : డీఈఓ రమేష్ కుమార్**

**కల్వకుర్తి, డిసెంబరు12 ప్రభాతవార్త:** విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని, ఉల్లాసాన్ని పొందడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. గురువారం చారకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ టోర్నీలో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలకు డీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించారు. సీఎం కప్ టోర్నీలో భాగంగా గ్రామస్థాయిలో గెలిచి మండల స్థాయికి వచ్చిన విద్యార్థులను డీఈఓ మండల స్థాయి అధికారులు అభినందించారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో డీఈఓ కరచాలనం చేసి పలకరించారు. వాలీబాల్, ఖోఖో ఆటలను డీఈఓ కొద్దిసేపు తిలకించారు.ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని పొందడానికి, ఉల్లాసంగాఉండడానికి క్రీడలుఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. సీఎం కప్ టోర్నమెంట్‌లో భాగంగా జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులువెళ్లాలని సూచించారు. పోటీల్లో గెలుపోటములు సహజమని వాటిని అనుభవంగా తీసుకొని ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాలన్నారు. అంతకుముందు డీఈఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఈఓ రమేష్ కుమార్

ర్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రుచికరమైన మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన కూరగాయలతోచేసిన వంటకాలు తయారు చేసి అందించాలని ఆదేశించారు. డీఈఓ వెంట చారకొండ తహసిల్దార్ సునీత, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఎంఈఓ ఝాన్సీ రాణి, జీహెచ్ఎం భగవాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్**

**వనపర్తి టౌన్ డిసెంబరు 12 ప్రభాతవార్త:** ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, బేసిక్ పే అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్నకాంట్రాక్టుఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్షలో దాదాపు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, కూడా ఏండ్ల తరబడి గా వారు చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని, వారిని క్రమబద్ధీకరించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ వారు పట్టించుకోలేదని, ప్రజపాలనలో నైనా వారికి న్యాయం చేయాలన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఈసమగ్ర శిక్ష కార్యక్రమం ప్రారంభమైందని, ఇపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పే స్కేల్ ఇస్తున్నారని,ఇక్కడ కూడా అమలు చేయాలనికోరారు. తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్థంగా నిర్వహిస్తున్నారని,ప్రభుత్వ ఉద్యోగుల మాదరిగానే విధులు నిర్వహి స్తున్నా కూడా వారికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు. ప్రతి



సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతున్న రాచాల

ఉద్యోగికి 10లక్షల రూపాయల జీవిత బీమాతో పాటు ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నవారికి,చేసినవారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వెయి టేజ్ కల్పించి,12నెలలవేతనం ఇవ్వాలన్నారు.వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ముఖ్యమంత్రి తో మాట్లాడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసిపొలిటికల్ జెఏసి నాయకులు భీమన్న నాయుడు, మహేందర్ నాయుడు, శివశంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు వహీద్, లోహిత, శ్రీలత, హేమలత పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడం

**కొత్తకోట డిసెంబరు12 ప్రభాతవార్త:** రాజకీయ లబ్ధికోసం అక్రమంగా అరెస్ట్ చేయడానికి ఎవరు భయపడేది లేదని సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎద్దులనాగేష్ అన్నారు.గురువారం కొత్తకోట పోలీస్ స్టేషన్లో అక్రమంగా అరెస్ట్ చేసిన ఎద్దుల నాగేష్ కు కొత్తకోట, మదనాపూర్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీ, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు మద్దతుగా పోలీస్ స్టేషన్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎద్దుల నాగేష్ మాట్లాడుతూ నాటేల్లి గ్రామానికి రెండు సార్లు సర్పంచ్ పదవి చేశానని ఎలాంటి అవినీతి మచ్చ అంటుకోకుండా పని చేసిన చరిత్ర నాది అని అన్నారు.మా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం నాపై బురద చల్లుతున్నారని గ్రామ ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. నిజంగా నేను పక్క రాష్టం నుండి ధాన్యాన్ని తెచ్చి అమ్మినట్టు రుజువు చేస్తే ముక్కు నేలకు రాసి రాజకీయ సన్యాసంచేస్తా లేకపోతె మీరు రాజకీయాల నుండి తప్పుకుంటారా అని సవాల్ విసిరారు. 10 సంవత్సరాలు నాటవెల్లి గ్రామానికి సర్పంచ్‌గా ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కులం మతం గుడి బడి అందరి సమన్వయంతో పరిపాలన సాగించాము నన్ను రాజకీయపరంగా ఎదుర్కోలేకఈ నింద వేస్తున్నారని అన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో నాపై తప్పుడు ఆరోపణలు చేసి కేసులు పెట్టి గ్రామానికి సేవలు అందేలా చేయకుండా.. రాజకీయ కక్ష సాధింపుచర్యలు చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్ల పిరికితనానికి నన్ను రాజకీయంగా ఎదుర్కోనలేక నన్ను అక్రమంగా అరెస్టును చేయించారని ఆరోపించారు.ఈ అరెస్టులకు “బుడ్డ“ కూతలకు, కాంగ్రెస్ వాళ్ల తాటాకు చప్పుళ్ళకు, అదిరేది లేదు బెదిరేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ లు విశ్వేశ్వర్, కృష్ణయ్య, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, కౌన్సిలర్లు రాములు యాదవ్, మాజీ సర్పంచులు శంకర్, లక్ష్మణ్‌నాయక్, లక్ష్మికాంత్,ఆకులశ్రీను,గోపాల్ నాయక్, నాయకులు శ్రీనుజీ, అయ్యన్న, ప్రేమదానం, బాలయ్య నాయుడు,నెహ్రు, వసీం, మనోజ్, మహేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ గ్రౌండ్ హైస్కూల్ మధ్యాహ్న భోజనంలో పురుగులు,రాళ్లు రావడంతో పిడిఎస్‌యు నాయకులు విద్యార్థులతో కలిసి పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం వండిన మధ్యన భోజన పథకం బాగులేని కారణంగా వండిన అన్నాన్ని పరిశీలించి అన్నం వడ్డించారు. ప్రజా పాలనలో ప్రభుత్వ పాఠశాలలో పురుగులు, రాళ్లు రావడం సిగ్గుచేటు అన్నారు. దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని అందుకని వెంటనే అన్ని ప్రభుత్వపాఠశాలలో మధ్యాహ్నభోజనములో నాణ్యత పాటించాలని తెలిపారు. ఒకవేళ లేని పక్షాన పిడిఎస్‌యు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, ఎమ్మెల్యే ఆఫీస్‌ల వద్ద ధర్నాలు చేయడానికి కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు పార్వతి, సాగర్, నాయకులు విష్ణు,రేణుక,అంజి,వైశాలి,నర్సింహాతో పాటు మిగితా నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గుడిసె దగ్ధం

**చిన్నచింతకుంట, డిసెంబరు12 ప్రభాతవార్త:** మండలంలోని పల్లమర్రి గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై పూరి గుడిసె దగ్ధమైన సంఘటన బుధవారంఅర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రామాంజనేయులు కుటుంబం పూరి గుడిసెలో నివాసం ఉంటున్నారు వీరు బుధవారం ఇంటికి తాళం వేసి వేరే గ్రామానికి శుభకార్యానికి వెళ్లారు. బుధవారం అర్ధరాత్రి విద్యుత్ షాక్‌తో మంటలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించేలోపు పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది.పూరి గుడిసె దగ్ధమైన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఇంట్లో టీవీ ,సైకిల్, కుట్టు మిషన్, 50వేల నగదు, ఇంటి సామాగ్రి, బట్టలు పూర్తిగా దగ్ధమైపోయాయి.సుమారు రెండులక్షల పైగా ఆస్తి నష్టం జరిగిందని రెవెన్యూ అధికారులుఅంచనా వేశారు.గురువారం పూరి గుడిసె దగ్ధమైన సంఘటన సమాచారం తహసిల్దార్ ఎల్లన్నకు తెలియడంతో గ్రామానికి వెళ్లి పూరిగుడిసె దగ్ధంపై గ్రామస్తులతో పూర్తి సమాచారాన్ని సేకరించారు.గూడు లేక దిన స్థితిలో ఉన్న రామాంజనేయులుకు పదివేల ఆర్థిక సహాయం, 50కేజీల బియ్యాన్ని అందించారు.విద్యుత్ షాక్‌తో పూరిగుడిసె కాలిపోయిన విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికితీసుకెళ్లి రామాంజనేయులు కుటుంబాన్ని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి తెలిపారు.

## దత్త స్వాముల పాదయాత్ర

**మక్తల్, డిసెంబరు12 ప్రభాతవార్త:** ఈనెల 14న జరిగే దత్త జయంతిని పురస్కరించుకొని గత కొంతకాలంగా మండల, అర్థ మండల దీక్షలు చేపట్టిన దత్త స్వాములు గురువారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని శిరిడి సాయి ఆలయం వద్ద దత్త స్వాములు ఇరుముడులు ధరించి పస్పుల సమీపంలోని వల్లభాపురం దత్త పీఠం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం దత్త పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 14న దత్త పీఠంలో పెద్ద ఎత్తున పూజాకార్యక్రమాలను నిర్వహించనున్నారు.కార్యక్రమంలో బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, దత్తప్ప, చిట్యాల లక్ష్మణ్, చక్రధర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల మైనార్టీలో తనిఖీలు

**కొత్తకోట డిసెంబరు12 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణం లో గవర్నమెంట్ బీసీ హాస్టల్, కానాయపల్లి గురుకుల మైనార్టీ పాఠశాలలను ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎండి ముస్తఫా ఫుడ్ తనిఖీలు చేశారు. దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గురుకులాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కు డైట్ కాస్మటిక్ చార్జెస్ గత ప్రభుత్వం చేయలేని పని ఈ ప్రభుత్వం చేయడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు ఏవిధంగా ఆహారం అందిస్తున్నారు ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏం సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని హాస్టల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర అసెంబ్లీ ఎన్ఎస్‌యుఐ వైస్ ప్రెసిడెంట్ సాయిరామ్ యాదవ్, కొత్తకోట టౌన్ ప్రెసిడెంట్ వలుగుమాను శ్యామ్, ఎన్ఎస్‌యుఐ కొత్తకోట వైస్ ప్రెసిడెంట్ జె.శ్రీకాంత్‌శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన మురుగు కాలువలు

**కృష్ణ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మండలంలోని,గుడే బల్లూరు గ్రామం, బోయినిగేరి కాలనీలోని ప్రజలను దశాబ్ద కాలంగా మురుగు సమస్య వెంటాడుతుంది. వీటికి ఇరువైపులా ఏర్పాటుచేసిన రాతికట్టు అస్తవ్యస్తంగా మారింది. కొన్నిచోట్ల రాళ్లు జారి పడుతున్నాయి. దీని కారణంగా ఎక్కడికక్కడ కాలువలు పూడుకుపోవడంతో మురుగు తిష్ట వేస్తోంది. ఫలితంగా దుర్వాసనతో పాటు దోమల బెడద అధికమైంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే అభివృద్ధికి నోచుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకొని మురుగు కాలువను బాగు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోయిలకొండ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డా. జిసన్ అలీ రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ వైద్య శిబిరాలలో పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. దూడలకు నట్టల నివారణమందులను తాపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, పశువైద్య సిబ్బంది ప్రశాంత్, శ్యాముద్దీన్, గోపాలమిత్ర సూపర్వైజర్ వాసుదేవ్, గోపాల మిత్రులు రామకృష్ణ,వెంకోజీ, రాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

**కొత్తకోట డిసెంబరు12 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ కేంద్రంలో జరిగిన సీఎం కప్ క్రీడా పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు కాంగ్రెస్ నాయకులు, అధికారులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుకేసిని,మండల తాహాశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల అభివృద్ధి అధికారి చెన్నమ్మ, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పిక్రుష్ణారెడ్డి, కౌన్సిలర్ నారాయణమ్మ, మున్సిపల్ మేనేజర్ రవీందర్, వివిధ పాఠశాలల పీటీలు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ కమిటీలు ఏర్పాటు

**కొత్తకోట డిసెంబరు 12 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీలోని 235బూతు,11వార్డులో వార్డుకౌన్సిలర్ భరత్ భూషణ్, సభ్యత్వాల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఓబిసి మోర్చా స్టార్ బాలు, రాజారామ్ కలిసి నూతన బూత్ కమిటీని ఏర్పాటు చేశారు.నూతన బూత్ కమిట్ అధ్యక్షుడుగా నందిమల్ల రాజు, ప్రధాన్ కార్యదర్శిగా అల నరసింహ రెడ్డి, సోషల్ మీడియా ఇంఛార్జి గా చీర్ల ప్రశాంత్ సాగర్,లాబర్ది ప్రముక్‌గా చంద్రకంటి బాలకృష్ణ,మాన్‌కి బాత్ ప్రముక్ గా పిజీ మహేష్ యాదవ్, బీఏప ప్రముక్‌గా నందిమల్ల వెంకటేష్,మందగిరి చెన్న కేశవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు మధ్యమోని ఆంజనేయులు, మధ్యమోని పెంటన్న యాదవ్, మధ్యమోని గట్టన్న,మందగిరి కురుమూర్తి, మందడి రాజు,చంద్రకంటి రవికుమార్,కళ్యాణ, వెంకటేష్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్‌కు బిజెపి మద్దతు

**లేఖను అందజేసిన జిల్లా అధ్యక్షులు**

**గద్వాల డిసెంబరు 12 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కోర్టు సముదాయ నిర్మాణ స్థలం విషయంలో న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు భారతీ జనతా పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి గురవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి ఖాజా మైనుద్దీన్, ప్రధాన కార్యదర్శి కొండాపూర్ షఫీవుల్లాలకు తమ మద్దతు లేఖను అందజేశారు.ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా న్యాయవాదులు చేస్తున్న నిరసనపై పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ తమతో చర్చించారన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల ఉన్న దృష్ట్యా ఢిల్లీలో ఉన్న డికె అరుణ న్యాయవాదులతో సమావేశం కాలేకపోతున్నారన్నారు.గద్వాలన్యాయవాదులు చేస్తున్న నిరసన సమంజసమైనదిగా తమ పార్టీ భావిస్తున్నదన్నారు.అదే సమయంలో న్యాయవాదులు, కక్షిదారుల రక్షణ ప్రజల అవసరాలన కూడా దృష్టిలో ఉంచుకొని ఈ నిరసనకు మద్దతు ఇవ్వాలని పార్టీ నిర్ణయించిందన్నారు.ఈ పని సాధనకు గద్వాల బార్ అసోసియేషన్ చేపట్టనున్ననిరసన కార్యక్రమాలకు తమ పార్టీ మద్దతుగా నిలుస్తుందని రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్బోటే,రజకసంఘం జిల్లాఅధ్యక్షుడు చాకలి నరసింహులు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, ఐటి సెల్ జిల్లా కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజె ప్రధాన కార్యదర్శి తరుణ్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ అనిల్, నేతలు డిల్లీ వాల కృష్ణ, సాయి,శ్యామ్ సుందర్, లడ్డు రాజు, నిజాంకారి మురళిధర్ తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

**ధన్వాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ఈనెల 9నుండి 11వరకు ఆల్ ఫోర్స్ హై స్కూల్, కొత్తపల్లి కరీంనగర్ జిల్లాలో నిజామాబాద్ జరిగిన 68 వ.రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్యనెట్ బాల్14 సంవత్సరాలలోపు బాలబాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాలుర జట్టు తరఫున పాల్గొన్న స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న అశోక్ రాథోడ్, అరవింద్ నాయక్, చరణ్, రాకేష్, బాలరాజు, త్రిశాంత్, శివ, బాలకృష్ణ ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్నగర్ జట్టుకు ఫస్ట్ రన్నర్ ఆఫ్ రెండో బహుమతి సిల్వర్ మెడల్ సాధించారని ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు. వీరి ప్రతిభ పట్ల జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ నరసింహులు, డివైఎస్ఓ శెట్టి వెంకటేష్, జిల్లా పిఈటి, పీడీలు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సాంబయ్య,నాయక్, పీడి కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ పీఈటి ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు పట్టణంలో ఎమ్మెల్యే పర్యటన

**కల్వకుర్తి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, ఆదే విధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. అదే విధంగా రైతులకు రాయితీపై మంజూరవుతున్న డ్రిప్ పైపులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి మున్సిపాలిటి కౌన్సిలర్లు, స్థానిక, మండల నాయకులుహాజరై విజయవంతం చేయాలని కోరారు. వివిధ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఆయా శాఖల అధికారులు గ్రామాల వారిగా సమాచారం అందించారని, లబ్దిదారులు విచ్చేసి చెక్కులను తీసుకోవాలన్నారు.

## భగవద్గీత పఠనంతోనే మనిషిలో పరివర్తన సాధ్యం

**బిజినేపల్లి, డిసెంబరు12 ప్రభాతవార్త:** భగవద్గీత పఠనంతోనే మనిషిలో పరివర్తన సాధ్యమవుతుందని నాగర్‌కర్నూల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ నాగరాజు అన్నారు. అంతర్జాతీయ భగవద్గీత దినోత్సవము సందర్భంగా రిషి పరంపర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నంది వడ్డేమాన్ గ్రామంలోభగవద్గీత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.హిందూ పవిత్ర గ్రంథం భగవద్గీత పుట్టినరోజు కావడంతో భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా హిందూ పంచాంగం ప్రకారం మార్గశిర శుద్ధ ఏకాదశి రోజుజరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.భగవద్గీత శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహన ఎట్లా చేయాలో తెలియక తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించి నటువంటి మహోపదేశం.అర్జునుడికే కాదు,కర్తవ్య నిర్వహణలో ప్రతి ఒక్కరికీ ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీతను పఠించడం మంచి ప్రయత్నం అని అన్నారు.ప్రతి ఒక్కరూ భగవద్గీత పఠనం తప్పని సరిగాచేయాలని,ఇది ప్రతి ఇంటిలో వుండాల్సిన గ్రంథమని అన్నారు.ఈ నంది వడ్డేమాన్‌లోని చిన్న పిల్లలు సైతం గీతా పఠనం చేస్తుంటే చాలా సంతోషంగా వుందనిఅన్నారు.చాలా వ్యయ ప్రయాసలకోర్చి సొంత డబ్బు ఖర్చు చేస్తూ భగవద్గీత గ్రంథాలను వాటికి సంబంధించిన గ్రంథ పఠన పీఠిక, పుస్తక సంచినీ విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ భగవద్గీత పఠనంచేయిస్తున్న ప్రముఖ న్యాయవాది ఏసిపి శ్రీరామ్ ఆర్య అభినందించారు అనంతరం ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది, ఆర్.ఎస్.ఎస్. పాలమూరు విభాగ్ సంచాలకులు ఏవి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నందీశ్వర, శనైశ్వర ఆలయప్రధాన అర్చకులు డా.గవ్వమఠం విశ్వనాథ శాస్త్రిలు హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి ఉపాధ్యాయుడు నిరంజన్, న్యాయవాది వి .రాంబాబు, విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడానికే సీఎం కప్ పోటీలు

**వెల్దండ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడానికే సీఎం కప్ ఆటల పోటీలను తీసుకొచ్చారని కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వావిళ్ళ ఉమ మనీలా సంజీవ్ యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల ఆవరణలో గురువారం సీఎం ఆటల కప్‌పోటీలను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వావిళ్ళ ఉమ మనీలా సంజీవ్‌యాదవ్, మండల ప్రత్యేక అధికారి ఖజా నాజీమ్ అలీ, మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడల ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఓడిపోయిన వారు కృంగిపోకుండా మరింత శిక్షణ తీసుకొని గెలువాలని, గెలుపు ఓటములు సహజమన్నారు. మొదటిసారి పాఠశాలకు వచ్చిన మార్కెట్ చైర్ పర్సన్‌ను పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవోసత్యపాల్‌రెడ్డి, ఎంఈఓ చంద్రుడు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, సింగిల్‌విండో డైరెక్టర్ మట్టవెంకటయ్యగౌడ్, నాయకులు అలీ, ఎర్రశ్రీను ముదిరాజ్, పంతుల నాయక్, కృష్ణ ముదిరాజు, ముదిగొండ రమేష్, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కృష్ణయ్యగౌడ్ కుటుంబానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ

**జడ్చర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త:** జడ్చర్ల నుండి తన స్వగ్రామమైన లింగంపేట్‌కి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో లింగంపేట్ గ్రామమాజీ సర్పంచ్, టిఆర్ఎస్ నాయకుడు కృష్ణయ్య గౌడ్ బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గురువారం ఉదయం కృష్ణయ్య గౌడ్ భారతీయ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. పార్టీ పరంగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. చిన్న వయసులోనే ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, నాయకులు కోడుగల్ యాదయ్య, ప్రణీల్‌చందర్, ఇమ్ము తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మెరుగైన ఆహారం, మంచి విద్యనందించాలి

**గద్వాల డిసెంబరు 12 ప్రభాతవార్త :** విద్యార్థులకు మెరుగైన ఆహారం, మంచి విద్యను అందిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ యం.ప్రియాంక అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గట్టు మండలం మాచర్ల ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం గట్టు మండలంలోని బోయలగూడెం ఎం పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలోని 9, 10 వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసెస్ నిర్వహించారు. పదవ తరగతి పాస్ అవ్వడానికి పాటించాల్సిన మెలకువలు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అలాగే పాఠశాలలోని వంటగదిని పరిశీలించి పారిశుద్ధం పై ఆరా తీశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మెరుగైన ఆహారం, విద్య అందించాలని త్రాగునీటిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆమెసూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ అధికారి నర్సింహులు, జిల్లా కోఆర్డినేటర్ జ్యోత్స్న, ఐసిపిఎస్ కౌన్సిలర్ సురేష్, హెచ్ ఎం శ్రీధర్ రెడ్డి ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలి

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 12, ప్రభాతవార్త :** పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై రూపొందించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లె శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని, త్వరితగతిన వారి మానసిక సమస్యలను గుర్తించి నివృత్తిలను మానసిక వైద్య నిపుణుల దగ్గర కౌన్సెలింగ్ ఇప్పించాలని, వారికి అనుకూలం ధైర్యం చెబుతూ వారు మానసికంగా ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ వాల్ పోస్టర్లను అన్ని విద్యా సంస్థల దగ్గర ఏర్పాటు చేసి పిల్లలందరికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్రరావు డా. రాజేష్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రుక్మద్దీన్ మృతి పార్టీకి తీరని లోటు

**కల్వకుర్తి రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్ రుక్మద్దీన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రుక్మద్దీన్ గత వారం రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జీడిపల్లి గ్రామానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రుక్మద్దీన్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నో సేవలు అందించారన్నారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేసి చేయడంతో అతనికి రుక్మద్దీన్ సేవలను గుర్తించి మండల కోఆప్షన్ సభ్యునిగా అవకాశం ఇచ్చామని తెలిపారు. వారి వెంట పట్టణ అధ్యక్షుడు బాలాజీ మను, కో ఆప్షన్ నెంబర్ మనోహర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఉపసర్పంచ్ ఖాజా, మాజీ ఎంపీటీసి మేకల్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పట్లయ్య కిషోర్, తాండ్ర తిరుపతి, పట్నేలగణేష్ తదితరులు ఉన్నారు.

## చిన్నంబావి నూతన ఎస్సై జగన్ మోహన్

**చిన్నంబావి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** చిన్నంబావి మండలం నూతన ఎస్ఐ గా జగన్మోహన్ బాధ్యతలు చేపట్టారు. ఆయనను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, మాజీ సర్పంచ్ బీచ్‌పల్లి యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ చిన్నంబావి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన వారిని పోలీస్‌శాఖ విశ్వసించేలా పని చేయాలని కోరారు. నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజా సమస్యల పరిష్కారానికి మా పోలీస్ శాఖ మా తరఫున ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో తేజరెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి రవీందర్ గౌడ్ , లక్ష్మిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జక్కుల శేఖర్ యాదవ్, ముష్టి సత్యనారాయణ, ముష్టి కృష్ణయ్య, కుమ్మరి శేఖర్ యాదవ్, మధు గోపిమహేష్ యాదవ్, యువ నాయకులు జక్కుల సురేష్ యాదవ్, జక్కుల నరసింహా, జక్కుల రవి పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలు

**అయిజ డిసెంబరు 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడలు గురువారం ముగిశాయి ఇందులో భాగంగా పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడలు ముగియు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి 15వ వార్డు కౌన్సిలర్ రామమ్మ పాల్గొన్నారు. క్రీడలు ఎంపీడీవో వెంకయ్య తాహశీల్దార్ జ్యోతి ల ఆధ్వర్యంలో దాదాపు మూడు రోజులపాటు 12గ్రామాల విద్యార్థిని విద్యార్థులు చే ఈ క్రీడల నిర్వహించి మండల స్థాయి సెలక్షను నిర్వహించడం జరిగింది.దాదాపు 100 మంది విద్యార్థిని విద్యార్థులు ఇక్కడ సెలెక్ట్ అయి గద్వాలలో 16వ తారీకు నుండి జరుగబోయే జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో గ్రామస్థాయిలో నిర్వహించి మట్టిలో మాణిక్యాల లాంటి క్రీడాకారులను పైకి తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం పని చేయడం చాలా సంతోషంగా ఉందంటూ అధికారులు అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మాట్లాడుతూ నేను ఒక నేషనల్ క్రీడాకారుడిగా, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొన్న అనుభవంతో ఇటువంటి క్రీడలను ప్రభుత్వం ఎంకరేజ్ చేయడం వల్ల మారుమూల గ్రామాల నుండి అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసేవారుగా తయారు అవుతారని ఇది ఒక మంచి అవకాశాన్ని కల్పించింది. మరోసారి ఇటువంటి క్రీడలు నిర్వహిస్తే ఏ కార్యక్రమానికైనా తన వంతు సహాయాన్ని ప్రభుత్వం తరఫున నా తరఫున అందిస్తానని అధికారులకు విన్నవించుకోవడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని స్కూళ్ల పీఈటీలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆటల పోటీలకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 12 ప్రభాతవార్త:** సీఎం కప్ టోర్నమెంట్‌లో భాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాలఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో ఆటల పోటీలు పూర్తయ్యాయని, అక్కడ గెలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో ప్రభుత్వబాలుర జూనియర్ కళాశాల మైదానంలో పాల్గొనున్నట్లు చెప్పారు. క్రీడల నిర్వహణకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయులను కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. అదేవిధంగా, క్రీడలు నిర్వహించబోయే ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు.సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్**

జిల్లా కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో రహదారులు భవనాల శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను క్షేత్రస్థాయికి వెళ్లి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక చింతల హనుమాన్ దేవాలయం దగ్గర రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పెండింగ్‌లో ఉన్నరోడ్డును వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పానగల్ రోడ్డులో కూడా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్థానికంగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసి సంక్రాంతి పండగలోపువాడుకలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఆర్అండ్‌బి అతిథి గృహం ముందుకాంపౌండ్ వాల్‌తోపాటు, ముందు ఉన్న కాలువకు రిటైనింగ్ వాల్ నిర్మించి సిసి రోడ్డు కూడావేయాలని ఆదేశించారు.ఆర్అండ్‌బీ కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్యానాయక్, డిఈ సీతారామస్వామి, తహశీల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజల మన్ననలు పొందుతున్న పథకాలు

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల చేత మన్ననలను పొందుతున్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ పథకాలు దేశం గర్వించేలా ఉన్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుస్థిరమైన సమర్థపాలనను అన్ని వర్గాల ప్రజలు కీర్తిస్తున్నారని ఆయన కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు లబ్ధిదారులకు మంజూరైన రూ.5 లక్షల చెక్కులను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకుఅండగా నిలుస్తుందన్నారు. పథకం అమలులో ప్రభుత్వ తీరును ఆయన కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రత్యేక రాష్ట్రంలో సమర్థవంతంగా నిర్వహిస్తూఎంతోమంది అభాగ్యులకు అండగా నిలిచిందన్నారు. కష్టాలలో ఉన్న పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయాలని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి పోలీస్ సిబ్బంది విధులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



గద్వాల టౌన్ గస్తిలో డ్యూటీలో ఉన్న సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

**గద్వాలటౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** గద్వాల్ పట్టణ నైట్ పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, గస్తీ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు స్వయంగా వెళ్లి అర్ధ రాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. అందులో భాగంగా గద్వాల్ పట్టణం లోని రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, కృష్ణ వేణి చౌక్, బీరెల్లి రోడ్డు, రైల్వే స్టేషన్, న్యూ హౌసింగ్ బోర్డు ప్రాంతాలలో తిరుగుతూ అక్కడి సిబ్బంది నిర్వహిస్తున్న గస్తీ, బ్లూ కోల్ట్స్ ,పెట్రోల్లింగ్, ఫుట్ పెట్రోలింగ్ విధులను అకస్మిక తనిఖి చేసి, వారు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు, రాత్రి సమయాలలో తిరిగే వారిని, వాహనాలను ఏలాంటి తనిఖీలు చేపడుతున్నారు, లాడ్జి లలో ఏలాంటి తనిఖీ లు చేపడుతున్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పాపిలాన్ డివైస్ ను ఉపయోగించి ఫ్రింగర్ ప్రింట్ తీసుకునే విధానాలను, పాయింట్ బుక్స్ విజిటింగ్ ను, ఫూట్ పెట్రోలింగ్ జరిగే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ రాత్రి సమయాల్లో రోడ్ల పై గాని, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాలలో,కాలనీలలో తిరిగే వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అను మానాస్పదగా కనిపిస్తే తప్పనిసరిగా పాపిలాన్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్స్ తీసుకొని యాప్ లో చెక్ చెయ్యాలని సూచించారు. అలాగే రాత్రి సమయంలో ఇసుక, మొర్రం అక్రమ రవాణాపై దృష్టి పెట్టాలని, అనుమతి లేని వాటిని నైట్ డ్యూటీ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. రైల్వే పరిసర ప్రాంతాలలో రాత్రి 11 గంటల నుండి 3 గంటల సమయాల్లో ఎన్ని ట్రైన్స్ వస్తాయి, ఎంత మంది ప్రయాణికులు దిగడం, ఎక్కడం జరుగుతుంది, ట్రాక్ వెంబడి గస్తీ విధులు ఎలా నిర్వహిస్తున్నారు వంటి వివరాలు పరిశీలించి ప్రాపర్టీ నేరాల పకడ్బందీ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తల పై నైట్ డ్యూటీ ఇంచార్జి అధికారి ధరూర్ ఎస్సై షుకూర్ కు పలు సూచనలు చేశారు. అనంతరం గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను అకస్మిక తనిఖీ చేసి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని గస్తీ, బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ డ్యూటీలు నిర్వహించబడుతున్నాయి, ఎంత మంది డ్యూటిలలో వున్నారు, నైట్ వాచ్ డ్యూటీ అధికారులను తనిఖి చేసి ఎస్సై కళ్యాణ్ కుమార్‌కు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో ఎస్పీ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకర్ల నిర్లక్ష్యం కారణంగానే రైతులకు అందని రుణమాఫీ



ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్

**వెల్దండ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్న బ్యాంకర్ల నిర్లక్ష్యం కారణంగానే మరి కొంతమందికి రైతులకు రుణ మాఫీ ఆలస్యమవుతుందని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్ అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలోని సింగిల్‌విండో బ్యాంకును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు రుణమాఫీ విషయంలో రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్‌యాదవ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీలో 1700 మంది రైతులకు గాను కేవలం 300 మందికి పైగా రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని మిగిలిన 1200 మంది రైతులకు ఆధార్ కార్డు తప్పిదాల కారణంగా రుణమాఫీ జరగలేదని గుర్తించారు. ఈ సందర్భంగా చైర్మన్ రైతు రుణమాఫీ సమస్య పరిష్కారానికై డిసిసిబి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌తో ఫోన్లో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి సొసైటీ ఆధ్వర్యంలో కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వ్యవసాయ శాఖ కమిషనర్‌ను కలుస్తామన్నారు. ప్రభుత్వం రైతుల మేలు కోసం అహర్నిశలు పనిచేస్తున్న బ్యాంకర్ల తప్పిదాల వల్ల రుణమాఫీలో రైతులకు జాప్యం జరుగుతుందన్నారు. రైతంగ సమస్యలు పరిష్కరించడం కోసం అధికారుల పనితీరుపై అవసరమైతే నిరసన కార్యక్రమాలు తెలుపుతామన్నారు. ప్రధానంగా వెల్దండ మండలంలోని సింగిల్ విండో బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న రైతుల రుణాల మాఫీ కోసం ప్రత్యేక రుణాల మాఫీకి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, నాయకులు కృష్ణ ముదిరాజ్, తాటికొండ కృష్ణరెడ్డి, అలీ, పంతులనాయక్, రమేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆరుగ్యారంటీల హామీలు నమ్మి మోసపోయిన ప్రజలు

**బిజెపి రాష్ట్ర నాయకులు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఆచారి, పాల్గొన్న బీజేపీ నాయకులు

**వనపర్తి టౌన్ డిసెంబరు12 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరుగ్యారంటీల హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని బిజెపి రాష్ట్రనాయకులు,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో బిజెపి శ్రేణులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరుగ్యారంటీల హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని విమర్శించారు. మన ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అయితే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశించారని కానీ ఒక్క అభివృద్ధి పనికి పునాది పడలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి పని చేయకుండా హైడ్రా పేరుతో హైదరాబాదులో పేద ప్రజల పొట్టలు కొట్టారని విమర్శించారు. అదే హైదరాబాదులో ఓవైసీకి చెందిన ఆస్తులన్నీ హైడ్రా పరిధిలోనే ఉన్నాయని ఎందుకు కూల్చలేదని ఘాటుగా ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఉన్న హిందువులంతా ఏకమై హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ, నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి, సబిరెడ్డి వెంకటరెడ్డి, సీతారాములు, రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, చిత్తారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజు కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు

**వెల్దండ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** వెల్దండ మండలం రాచూరు గ్రామ ముదిరాజుల విన్నపం మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తన నిధుల నుండి రూ.5 లక్షలను కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పత్రాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గున్నెల శ్రీనివాస్ ద్వారా మంజూరు పత్రాన్ని ముదిరాజ్ సోదరులకు అందించారు. ఈ సందర్భంగా గున్నేళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో అందించిన నిధులతో భవన నిర్మాణాన్ని నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని వారికి సూచించారు. ముదిరాజ్ భవన నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కమ్లల్లయ్య, రమేష్, వెంకటేష్, చెట్ల శ్రీశైలం, చంద్రయ్య, కాశన్న, బాలకృష్ణయ్య, వెంకటయ్య, రాజు, కుమార్, శ్రీనివాస్, జంగయ్య, ఆనంద్, నవీన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

చెప్పారు. కళాశాలలో ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కు గురైనట్లయితే వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడితే భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ఎవరు ర్యాగింగ్ వంటి వాటిల్లో తలదూర్చవద్దని తెలిపారు.మంచి వారితోనే స్నేహం చేయాలని, చెడు ఉద్దేశాలు ఉన్నవారితో స్నేహం చేయవద్దని సూచించారు. వైద్యవృత్తికి సమాజంలోఎంతో గౌరవం ఉంటుందని గుర్తు చేశారు. అసాంఘిక కార్యకలాపాల్లో ఎవరు జోక్యం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సునందిని, తాహశీల్దార్ రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ క్రీడోత్సవాలు

**పెబ్బేరు డిసెంబరు12 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ కబడ్డీ, కోకో,వాలీబాల్ గెలుపొందిన విజేతలకుబహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ,మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్, ఎంఈఓ జయరాములు,మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి,కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలి

**వెల్దండ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** విజయ డైరీలో గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న పాల బిల్లులు వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరుతూ వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామ విజయ డైరీ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు గురువారం హైదరాబాదులో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని,రాష్ట్ర విజయడైరీ చైర్మన్‌గుత్త అమిత్‌రెడ్డి, ఎండి చంద్రశేఖర్‌రెడ్డిలను కలిసి వినతి పత్రం అందించారు. పాడి రైతులు సకాలంలో బిల్లులు అందక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ద్వారా పాల బిల్లులు వెంటనే చెల్లించే విధంగా కృషి చేయాలని వినతిలో కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన

**వెల్దండ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ కమిటీ, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రజా పాలన ఇందిరమ్మ దరఖాస్తులను ఇంటింటికి తిరిగి పరిశీలించారు. నిజమైన ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి మోతిలాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడిన టీఏ రిమాండ్‌కు తరలింపు

**కల్వకుర్తి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** చారకొండ మండలంలో ఉపాధిహామీ పథకంలో టిఏగా విధులు నిర్వహిస్తున్న సంపత్ కుమార్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శంషుద్దీన్ తెలిపారు. గత 2020 సంవత్సరం డిసెంబర్ కంటే ముందు టీఏగా సంపత్ కుమార్ ఉపాధి హామీ పథకంలో రూ.6,50,902ల అక్రమాలకు పాడిపడినట్లు ఎంపీడీవో ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి నుండి టీఏ సంపత్ కుమార్ తప్పించుకుని తిరుగుతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై తన బృందంతో సంపత్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సల్వాది యాదయ్యకు ఉస్మానియా డాక్టరేట్

**బిజినేపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల రసాయన అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న సల్వాది యాదయ్యకు ఉస్మానియా డాక్టరేట్ పట్టా అందించింది. పేదరిక కుటుంబంలో జన్మించిన యాదయ్య రసాయన విభాగంలో క్యారెక్టరైజేషన్ అండ్ యాక్టివిటీ ఎవిలేషన్ అసిడిక్ జియో లైట్స్ ఫర్ వలేరైజేషన్ ఆఫ్ గ్లీసరల్ టు సాల్ కిటాల్ ఎ ఫ్యూయల్ ఆడేటివ్ మీద పీహెచ్డీ పూర్తి చేసి డాక్టర్ పట్టా అందుకోవడం జరిగింది.సల్వాది యాదయ్య ను ప్రిన్సిపాల్ సుమతి, అధ్యాపక బృందం సన్మానించారు. ఇలాంటి అధ్యాపకుడు తమ కళాశాలలో ఉండడం గర్వించదగిన విషయం అన్నారు.

## విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి చెందిన ఘటన వత్తుగుండ్ల గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించి గ్రామస్తుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వత్తుగుండ్ల గ్రామానికి చెందిన రైతు నడిమింటి అంజప్ప (చెప్రసీ)కి చెందిన కాడెద్దు మేత మేసుకుంటు పొలానికి సమీపంలో ఉన్న నడిమింటి నరసింహులు పొలంలోని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తీగ వేలాడి ఉంది. తీగను తాకడంతో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడడే మృతి చెందింది. మృతి చెందిన కాడెద్దు విలువ రూ.40 నుండి రూ.45 వేల వరకు ఉంది. నిరుపేద రైతుకు కాడెద్దు చనిపోవడంతో మరోటి తెచ్చుకునే స్థోమత లేదని ప్రభుత్వ పరంగా నిరుపేద రైతుకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు పెంటప్ప, మేకలి హనుమంతు, గజలప్ప పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రమాద బాధితునికి ఎల్‌ఓసి మంజూరు

**చిన్నంబావి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొల్లాపూర్ పెబ్బేర్ రోడ్డుపై పెద్ద దగడ సమీపంలో బుధవారం బైకు అదుపుతప్పి తీవ్ర గాయాలైన కొప్పునూరు గ్రామానికి చెందిన తలారి సందీప్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అగ్గన్నగారి శ్రీలత ప్రతాప్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బీచ్పల్లి యాదవ్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తలారి సందీప్‌ని పరామర్శించి ధైర్యం చెప్పారు. వెన్న ముక్కకు గాయమై నడవలేని స్థితిలో ఉండగా చిన్నంబావి మండలానికి నూతనంగా వచ్చిన కొత్త అంబులెన్స్‌లో తలారి సందీప్‌ని చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు పంపించడం జరిగింది.గురువారం నిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించి మంత్రివర్యులు జూపల్లికృష్ణారావు సహకారంతో మెరుగైన చికిత్స కోసం ఎల్ఓసి సందీప్ కుటుంబ సభ్యులకు ఇస్తామని అగ్గన్నగారి శ్రీలత ప్రతాప్ రెడ్డి, జంగ బీచుపల్లి యాదవ్ హామీ ఇచ్చారు.వీరితో పాటు తలారి సాంబ, పాలెం సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**బిజినేపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి 78వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సున్నితమైన వ్యక్తిత్వంతో నీతికి నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం కూచుకుల్ల దామోదర్‌రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్‌గా ఈ ప్రాంత అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రశాంత నిలయంలోని అనాథ వృద్ధులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మిద్దెరాములు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, మాజీ సర్పంచులు గంగనమోని తిరుపతయ్య, అమృత్‌రెడ్డి, నాయకులు బంగారిపర్వతాలు,కత్తెఈశ్వర్,నగేష్, కేటి తిరుపతయ్య, ముక్తార్, వీరేష్ ,వాల్య నాయక్, సూరి, దాసర్ల, సైదులు, తిరుపతి రెడ్డి, రాము, నసీర్, పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.